మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | ఆదివారం | 02-11-2025 | సంపుటి : 14 | సంచిక :146 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Sunday | 02-11-2025 | Volume :14 | Issue:146 | Pages:8 | Cost : 3 |



విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న

నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం

కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

**హైదరాబాద్, నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డితో హైకమిషనర్ ఆఫ్ కెనడా టు ఇండియా క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడంపై చర్చించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిషనర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావేశంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్ , ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డితో ఫ్రాన్స్ కాన్సుల్ జనరల్ మార్క్ లామీ బృందం భేటీ

అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులెట్ జనరల్ మార్క్ లామీ బృందం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూరో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మౌద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన సుదర్శన్ రెడ్డి...

మరోవైపు.. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇవాళ(శనివారం) రాష్ట్ర సచివాలయంలో సుదర్శన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు సుదర్శన్ రెడ్డి. అలాగే, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇతర నేతలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

## కాశీబుగ్గలో విషాదం



**శ్రీకాకుళం నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :** కాశీబుగ్గలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ఏకాదశి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలిరావడంతో ఒక్కసారిగా తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో స్పాట్ లోనే 10 మంది మృతి చెందినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. వెంటనే అప్రమత్తమైన స్థానిక అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## సైనికుల ధైర్యసాహసాలను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారు



2 లో

## నేను దేశద్రోహినా?



**హైదరాబాద్, నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తనను "దేశద్రోహి" అనడంపై తెలంగాణ మంత్రి, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు ఆయన హెచ్చరించారు. నేడు అజారుద్దీన్, కిషన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు."దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన నేను దేశద్రోహినా?" అని అజారుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణల నుంచి న్యాయస్థానం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. అయినప్పటికీ, మాట్లాడటానికి మరే అంశం లేక బీజేపీ నేతలు పదేపదే పాత ఆరోపణలనే తిరగదోడుతున్నారని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను దృష్టిలో ఉంచుకునే బీజేపీ తనను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తోందని ఆరోపించారు.కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని అజారుద్దీన్ ప్రశ్నించారు. "ఆయనకు కనీసం క్రికెట్ బ్యాట్ అయినా సరిగ్గా పట్టుకోవడం వచ్చా?" అంటూ ఘాటుగా విమర్శించారు. తన మంత్రి పదవి కేవలం ఆరు నెలల పాటేనని, త్వరలో ఎమ్మెల్సీ కాలేరని వస్తున్న విమర్శలపైనా ఆయన స్పందించారు. ఈ విమర్శలన్నింటికీ కాలమే సరైన సమాధానం చెబుతుందని అజారుద్దీన్ పేర్కొన్నారు.

## ఎనిమిది మందిపై పిచ్చికుక్కలు దాడి.

**సిద్దిపేట, నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :** గ్రామ సింహాల దాడిలో చిన్నారులు గాయపడిన ఘటన శనివా రం సిద్దిపేట జిల్లాలో జరిగింది. జిల్లా లోని అక్బర్‌పేట భూంపల్లి మండలం మోతే గ్రామంలో పిచ్చికుక్కలు స్వైర విహారం చేశాయి. రోడ్డుపై ఉన్న ఎనిమిది మంది పై పిచ్చికుక్కలు దాడికి దిగాయి. ఇంటి బయట ఆడుకుంటున్న చిన్నారుల తోపాటు పెద్దవారిపైనా దాడి చేశాయి. ఈ దాడిలో చిన్నారులు నిఖిల్, శ్రేయాన్స్, మనోజ్, నిత్యా శ్రీ, హారికతో పాటు వృద్ధులు బాలవ్వ, మైసయ్య గాయపడ్డారు. గ్రామస్తులు కుక్కల భారినుంచి వారిని రక్షించారు. గాయపడిన వారిని వెంటనే దుబ్బాక ఆసుపత్రికి తరలించారు. కుక్కల దాడితో గ్రామస్తులు భయాందోళనలో ఉన్నారు. రోడ్డుపైకి వెళదామంటే జంకుతున్నారు. ఏ కుక్క ఎటువైపు నుంచి వచ్చి దాడి చేస్తుందో తెలియదని భయంతో ఉన్నారు. కుక్కల బారి నుంచి అధికారులు తమను రక్షించా లని కోరుతున్నారు.

## కేటీఆర్‌కు టీపీసీసీ చీఫ్ కౌంటర్



**హైదరాబాద్, నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. 'అహనా పెళ్లంట' మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ ఇచ్చారు. సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ధ్వజమెత్తారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి బీఆర్ఎస్, కేటీఆర్ పై నిప్పులు చెరిగారు మహేష్ గౌడ్.బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీయే ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి పదవి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు మహేష్ గౌడ్. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇచ్చే రూ.5వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు.ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బీఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు.

## ఢిల్లీలో కొనసాగుతున్న వాయుకాలుష్యం

**న్యూఢిల్లీ, నవంబర్ 01 (నమస్తే హైదరాబాద్) :** దేశ రాజధాని ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ రోజురోజుకూ క్షీణిస్తోంది. గాలి నాణ్యత సూచీ ప్రమాదకర స్థాయిలో నమోదవుతోంది. తాజాగా శనివారం ఉదయం కూడా గాలి నాణ్యత సూచీ పేలవమైన స్థాయిలో నమోదైంది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న డేటా ప్రకారం.. శనివారం ఉదయం రాజధాని ప్రాంతంలో ఓవరాల్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 245గా నమోదైంది. మరోవైపు వాయు కాలుష్యం నివారించేందుకు ఢిల్లీ ప్రభుత్వం కీలక చర్యలకు దిగింది. బీఎస్ 6 నిబంధనలు పాటించని వాణిజ్య వాహనాలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపింది. వాయు

2 లో

## వారికి బుద్ధి చెప్పాలి



2 లో

# సైనికుల ధైర్యసాహసాలను రేవంత్ రెడ్డి అవమానిస్తున్నారు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం సందర్భంగా పాకిస్థాన్ గురించి సీఎం చేసిన వ్యాఖ్యలు దేశ గౌరవాన్ని, సైనికుల ధైర్యసాహసాలను అవమానించేలా ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పిస్తూ, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను ఉద్దేశించి రేవంత్ రెడ్డి కొన్ని వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పాకిస్థాన్ మనపై దాడి చేసినా భారత్ స్పందించలేదన్న అర్థం వచ్చేలా సీఎం మాట్లాడారని బండి సంజయ్ ఆరోపించారు. "జూబ్లీహిల్స్‌లో భారత్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆయన వ్యాఖ్యలు పాకిస్థాన్‌లోని ఉగ్రశిబిరాలను ధ్వంసం చేసిన మన సైనికుల ధైర్యసాహసాలకు అవమానం" అని బండి సంజయ్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఢిల్లీలో కొనసాగుతున్న వాయుకాలుష్యం

కాలుష్యం పెరిగిపోవడం దృష్ట్యా ఢిల్లీలో ఎన్సీఆర్ లో గ్రాప్ 1 కాలుష్య నియంత్రణ చర్యలు అమలవుతున్నాయి. తాజాగా గ్రాప్-2అమలు, నిర్మాణ పనులపై ఆంక్షలు విధించారు. బొగ్గు, కట్టెల వాడకం, డీజిల్ జనరేటర్ సెట్లపై నిషేధం ఉంది. ఈ వాయు కాలుష్యంతో ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనారోగ్యం బారిన పడుతున్నారు. శ్వాసకోశ, ఛాతీలో నొప్పి, దగ్గు, గొంతు నొప్పి వంటి సమస్యలతో బాధ పడుతున్నట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎయిర్ క్వాలిటీ నివేదిక ప్రకారం.. గాలి నాణ్యత(%ూ×ౕశీఝఎ%) 447కు పడిపోవడం అంటే దాన్ని తీవ్ర వాయు కాలుష్యంగా పరిగణించవచ్చు. ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 0-100 మధ్య ఉంటే గాలి నాణ్యత బాగా ఉండి, కాలుష్యం లేదని, ఏక్యూఐ 100-200 మధ్య ఉంటే గాలి నాణ్యత మధ్యస్తంగా ఉందని అర్థం. ఇక ఏక్యూఐ 200-300 మధ్య ఉంటే గాలి నాణ్యత అధ్వాన్నంగా ఉందని, ఏక్యూఐ 300-400 మధ్య ఉంటే గాలి నాణ్యత మరింత దారుణంగా ఉందని సూచిస్తుంది.

# వారికి బుద్ధి చెప్పాలి

హైదరాబాద్, నవంబర్ 1: అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు.మన పార్టీ నుంచి గెలిచి మేయర్ అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ఫైర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళ్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు.
ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ఫైర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# చిలుకూరులో విద్యుత్ అధికారులు బస్తీబాట

**నమస్తే హైదరాబాద్** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామంలో విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం చిలుకూరులో శనివారం విద్యుత్ అధికారులు బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ఫార్మర్ల పక్కన పెరిగిన పిచ్చి మొక్కలను చెట్లను తొలగించారు. అలాగే విద్యుత్ పోల్స్ మధ్య వేలాడుతున్న వైర్లను సరి చేశారు. విద్యుత్ సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరిస్తామని ఏవో శ్రీనివాసరావు సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# దేవునూరు గ్రామంలో రైతులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్) :** ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వరద ప్రవాహానికి దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించి, పంటలను నష్టపోయిన రైతులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే గారితో తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి సమాచారం లేకుండా, ముందస్తు చర్యలు తీసుకోకుండా ఒకేసారి ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి 8గేట్లు ఎత్తడం వల్లే ఆస్తి నష్టం, పంట నష్టం జరిగిందని తెలిపారు. వరద ప్రవాహం వచ్చిన తీరును, వరదలో కొట్టుకుపోయిన పంటలను ఎమ్మెల్యే క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిజర్వాయర్ గేట్లు ఎత్తడం వల్ల భారీగా వరదనీరు వచ్చి తీవ్రంగా నష్టపోయిన రైతులను ఓదార్చి భరోసా కల్పించారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టపోయిన రైతుల వివరాలను, పశు సంవర్ధకశాఖ అధికారులు పశువులను కోల్పోయిన రైతుల వివరాలను వెంటనే సేకరించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. నీటి విడుదల పై విచారణ జరిపించి బాద్యుల పైన చర్యలు తీసుకుంటానని రైతులకు హామీ ఇచ్చారు
రైతులకు సమాచారం ఇవ్వకుండా రిజర్వాయర్ గేట్లు ఎత్తిన నీటిపారుదల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద ఉదృతుని అంచనా వేయడంలో వైఫల్యం అయ్యారని, ముందస్తు జాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని తెలిపారు. వరద నీరు వెళ్లే కాలువను రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి రైతుల సహకారంతో కాలువ వెడల్పు చేయాలని సూచించారు
వరద ఉదృతికి పూర్తిగా దెబ్బతిన్న కల్వర్టును వెంటనే మారమ్మత్తులు చేపట్టాలని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైతే ఈజీఎస్ నిధులతో పనులు చేపట్టాలని అందుకు కలెక్టర్ గారితో స్వయంగా మాట్లాడుతానని అధికారులకు తెలిపారు. 15రోజులలో రోడ్డు పనులు పూర్తి చేయాలని అన్నారు. అలాగే శాశ్వత ప్రాతిపదికన వంతెన నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు
ఈ కార్యక్రమంలో వ్యవసాయ, పంచాయతీ రాజ్, నీటిపారుదల, పశు సంవర్ధక శాఖ అధికారులతో పాటు తహసీల్దార్, ఎంపిడివో, ఇతర అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సునీత గోపీనాథ్ కు మద్దతుగా కొమిరిశెట్టి సాయిబాబా ఎన్నికల ప్రచారం



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సునీత గోపీనాథ్ కు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శేరిలింగంపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్‌పేట్ డివిజన్ లోని వివేకానంద నగర్ కాలనీలో కొమిరిశెట్టి సాయిబాబా శనివారం మెదక్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పద్మా దేవేందర్ రెడ్డి,ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు సురేంద, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా,స్థానిక నాయకులతో కలిసి కొమిరిశెట్టి సాయిబాబా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి ప్రజలను మోసం చేస్తోందన్నారు. యువతకు ఉద్యోగాలు, గృహ నిర్మాణ హామీలు, మహిళలకు భద్రత వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చవిచూసిందని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించకుండా కేవలం రాజకీయ లాభాల కోసమే నడిచే కాంగ్రెస్ నాయకులను ప్రజలు గుర్తించి బుద్ధి చెప్పాలని సూచించారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలన్నా, పారదర్శక పాలన కొనసాగాలన్నా, ప్రజా సంక్షేమం మరింత వేగంగా జరగాలన్నా.. తప్పకుండా సునీత గోపీనాథ్ భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# మియాపూర్ లో అక్రమ భవనాన్ని కూల్చివేసిన హైడ్రా అధికారులు

**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** మియాపూర్ లో అక్రమ భవనంపై హైడ్రా యాక్షన్ ప్రారంభించింది. అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో అనుమతులు తీసుకుని పక్కనే ఉన్న శేరిలింగంపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన ఓ అక్రమ భవనాన్ని హైడ్రా అధికారులు శనివారం కూల్చివేశారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఐదంతస్తుల అక్రమ భవనం కూల్చివేత పనులను అధికారులు కొనసాగిస్తున్నారు. ఏకంగా హెచ్ఎండిఏ భూమికి ఎసరు పెట్టిన కేటుగాళ్లు నకిలీ ఎల్ఆర్ఎస్, ఎల్ఆర్ఎస్ కు కట్టినట్టు నకిలీ డిడిని సృష్టించి అక్రమ నిర్మాణం చేపట్టారు.అమీన్ పూర్ మండల పరిధిలోని సర్వే నెంబర్ 337, 338 ల పక్కనే శేరిలింగంపల్లి మండలం మియాపూర్ లోని సర్వేనెంబర్ 101 ప్రభుత్వ స్థలం ఉంది. అమీన్ పూర్ సర్వే నెంబర్ 337 338 లలో ఉన్న హుడా అప్రూవ్డ్ లేఔట్ లో 400 గజాల విస్తీర్ణం గల 126 ప్లాట్ నెంబర్ ను భాను కన్స్ట్రక్షన్స్ యజమానులు కొనుగోలు చేశారు. దీనికి ఆనుకొని మియాపూర్ సర్వేనెంబర్ 101 లో హెచ్ఎండిఏ ప్రభుత్వ స్థలాన్ని 473 గజాల మేర ఆక్రమించారు. ఆక్రమించిన స్థలానికి 126/%ణ , 126/ జుఖ్తీ, 126/జ% గా పేరుతో ప్లాట్లను సృష్టించారు. అనంతరం మొత్తం 873 గజాల విస్తీర్ణానికి అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధి నుంచి అనుమతులు తీసుకున్నారు. సదరు అనుమతుల కోసం నకిలీ ఎల్ఆర్ఎస్ ను సైతం సృష్టించారు. చివరికి ఎల్ఆర్ఎస్ కోసం చెల్లించే డిడిని సైతం నకిలీది సృష్టించిన కేటుగాళ్లు దర్జాగా ఐదంతస్తుల భవన నిర్మాణాలు చేపట్టారు. 2014లో ఎల్ఆర్ఎస్ మంజూరైనట్లు నకిలీ పత్రాలను సృష్టించి అనుమతులు తీసుకున్నారు. కాగా సర్వే నెంబరు 101 హెచ్ఎండిఏ ప్రభుత్వ స్థలం ఆక్రమణపై హెచ్ఎండిఏ అధికారులు హైడ్రా కు ఫిర్యాదు



చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైడ్రా అధికారులు 473 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి భవన నిర్మాణం చేపట్టినట్లు తేల్చారు. ఈ మేరకు నకిలీ ఎల్ఆర్ఎస్, ఎల్ఆర్ఎస్ డిడి నీ సృష్టించిన భాను కన్స్ట్రక్షన్స్ యజమానులు ఎల్లారెడ్డి తదితరులపై ఇప్పటికే అమీన్ పూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ మేరకు శనివారం సర్వే నెంబర్ 101 హెచ్ఎండిఏ ఆధీనంలోని ప్రభుత్వ స్థలంలో 473 గజాల విస్తీర్ణంలో చేపట్టిన ఐదంతస్తుల అక్రమ నిర్మాణాన్ని హైడ్రా అధికారులు కూల్చివేత చేపట్టారు

# భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలి.

## పేర్ల నాగయ్య, - సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్, తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి




**తిరుమలగిరి నవంబర్ 1 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** మెంథో తుఫాను ప్రభావంతో

కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ అధ్వర్యంలో తిరుమలగిరి డిప్యూటీ తహశీల్దార్ కు శని వారం నాడు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ పేర్ల నాగయ్య మాట్లాడుతూ, భారీ వరదలతో జిల్లాలో అనేకచోట్ల కోతకొచ్చిన వరి పొలాలు నేలపాలైనాయని, రైతు కుటుంబం మొత్తం ఆరుగాలం కష్టపడి పంటలు పండించి, తమ అప్పులు తీరుతాయని, ఆశపడ్డ రైతాంగానికి తుఫాన్ వలన నిరాశ మిగిలింది అన్నారు. చేతికందిన పంట నేల పాలవడంతో అప్పులకు వడ్డీలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది అన్నారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారు నష్టపోయిన రైతులకు ఎకరానికి 10000 చెల్లిస్తాం అనడం హాస్యాస్పదం అన్నారు. ప్రభుత్వం ఇస్తానన్న 10000 కనీసం కూలీలకు కూడా సరిపోని పరిస్థితి ఉందన్నారు.పాలకులకు రైతాంగం పట్ల నిర్లక్ష్యానికి ఇదొక మచ్చుతునక అన్నారు. ఐకెపి కల్లాలలోని వడ్లు, వర్షం తోటి చేలోనే నేలకొరిగిన పంట మొత్తం మొలకలు ఎత్తినాయని ఆవేదన చెందారు. నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 40 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు కందుకూరి కొండయ్య, నాయకులు మహమ్మద్ జానీ బే గం, ఈదుల యాదగిరి, కందుకూరు రవి, వనగండ్ల సోమయ్య, ఫతేపురం వెంకన్న, నాగిళ్ల పద్మ, నా గిల్ల యాదమ్మ, దాసరి లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్





**తిరుమలగిరి నవంబర్ 1 నమస్తే హైదరాబాద్ ప్రతినిధి** జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారి ఆదేశాల మేరకు మద్దిరాల మండల కేంద్రంలో వర్ష కాలంలో వచ్చే సీజన్ వ్యాధుల పట్ల గ్రామాలలో ప్రజలు అందరూ ఈగలు దోమలతో రోగాల బారిన పడే ప్రమాదం పొంచి ఉన్నదున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సాంస్కృతి ప్రచారని జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడినారు శనివారం మండల కేంద్రం లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కళాజాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు కళారూపాల ద్వారా కలప్రదర్శన చేసి మద్దిరాల మండలం లోని అన్ని గ్రామలలో అవగాహన కార్యక్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు ప్రతి ఒక్కరు వ్యక్తి గత శుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత ను పాటించాలని కోరారు గ్రామాలలో వీధుల వెంట చెత్త చెదారం లేకుండా మురుగు నీరు నిల్వ లేకుండా ఎప్పటికి కప్పుడు శుభ్రపర్చుకోవాలని కోరారు ఈ సీజన్ లొ డెంగ్యూ మలేరియా టైఫడ్ చికెన్ గుణ్య వంటి జబ్బుల బరినుంచి కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమం లొ తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్, టీమ్ లీడర్ పల్లెల లక్ష్మణ్, కళకారులు, పల్లెల రాము, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, కుందమల్ల నాగలక్ష్మి, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధా, ములకలపల్లి మల్లమ్మ గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# నీటి పాలైన రైతు కష్టం..!

### ప్రభుత్వం స్పందించి రైతులకు తక్షణమే నష్ట పరిహారం అందించాలి జనగామ జిల్లా కలెక్టర్ కు రైతుల పక్షాన వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి







**జనగామ(నమస్తే హైదరాబాద్):** జనగాం జిల్లా వ్యాప్తంగా నేలమట్టమైన పంటలను పరిశీలించి, రైతులకు భరోసా ఇటీవల కురిసిన అకాల వర్షాలు కారణంగా పంటలు పూర్తిగా నేలమట్టం కావడంతో తీవ్రంగా నష్టపోయిన రైతులను పరామర్శించారు. చేతికొచ్చిన పంట కళ్లెదుటే నీటిపాలవ్వడంతో కన్నీరుమున్నీరవుతున్న రైతుల గోడును ఆయన అడిగి తెలుసుకున్నారు. దెబ్బతిన్న వరి, పత్తి ఇతర పంట పొలాలను పరిశీలించి, రైతుల పరిస్థితిని చూసి చలించిపోయారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులు సర్వం కోల్పోయారు. వేల రూపాయలు పెట్టుబడి పెట్టి, కంటికి రెప్పలా కాపాడుకున్న పంట ఇలా నేలపాలు కావడంతో అన్నదాతలు తీవ్ర ఆవేదనలో ఉన్నారు. వారిని చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది,అని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి, వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో దెబ్బతిన్న పంటలపై సర్వే నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం కేవలం ప్రకటనలకు, హామీలకు పరిమితం కాకుండా నష్ట పోయిన ప్రతి రైతు కు వెంటనే పంట నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలి. రైతులు అధైర్య పడొద్దు. మీకు న్యాయం జరిగే వరకు మీ పక్షాన పోరడుతాను అని అన్నారు.

ఇదంతా ఈ కాంగ్రెస్ అసమర్ధ పాలనా వల్లనే ఇంత నష్టం జరిగింది అదే సమయానికి నీళ్లు, యూరియా ఇచ్చి కొనుగోళ్లు సెంటర్ ఏర్పాట్లు పూర్తి చేస్తే ఇంత నష్టం ఉండేది కాదు కాబట్టి దీనికే ఈ ప్రభుత్వమే బాధ్యత తీసుకొని నష్టపరిహారం తక్షణమే ఇవ్వాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు . జనగాం ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

## హబ్సిగూడ స్ట్రీట్ నెంబర్ -1 వీధిలో మంచినీటి సమస్యకు పరిష్కారం : కంది శ్రవణ్ రెడ్డి





**ఉప్పల్, నవంబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** హబ్సిగూడ డివిజన్ స్ట్రీట్ నెంబర్ -1 వీధిలో గత నాలుగు రోజులుగా మంచినీటి కృష్ణ పైప్ లైన్ పగిలిపోవడంతో ప్రజలు తీవ్ర నీటి సమస్యతో బాధపడుతున్నారని తెలిసి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు వాటర్ బోర్డు సహకారంతో మేడ్చల్ మల్కాజ్గిరి మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం హుటాహుటిన నీటి సమస్యకు పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కంది శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ అప్పిగూడ వాసులు మంచినీటి సమస్యను తన దృష్టికి తీసుకురావడంతో ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి దూచికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన వెంటనే జలమండలి అధికారులకు సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేయడంతో పనులు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. హబ్సిగూడ డివిజన్ ప్రజలు తమ సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ అధ్యక్షులు గన్నారం విజయకుమార్, నానాపురం శివరాజ్ మాదిగ, ఏదుల సాయి కిరణ్, వంగూరు కృష్ణ, గ్యార రాజు, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

## చిలుకూరులో యశోద ట్రస్ట్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

**నమస్తే హైదరాబాద్):**సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు గ్రామంలో యశోద ట్రస్ట్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మాట్లాడుతూ పేదలకు గ్రామ ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని ఏకైక లక్ష్యంతో దశరథ, యశోద వారి కుమారులు కాసాని అశోక్ నిర్ణయించుకున్నారు. నా వద్ద అనుభవం కలిగిన డాక్టర్లచే వైద్యం అందించేలా కృషి చేస్తామని తెలిపారు ఈ యొక్క అవకాశాన్ని ఈ రెండు నియోజకవర్గ ప్రజలు, మండల ప్రజలు,గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, ఎంపీడీవో గిరిబాబు మరియు ఎస్సై సురేష్ రెడ్డి, చిలుకూరు మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## చండీ హోమంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ లోని శ్రీ సాయి బృందావన క్షేత్రంలో శ్రీ స్వామి సిద్ధయోగి పర్యవేక్షణలో నిర్వహించిన రుద్ర సహిత మహా చండీ హోమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ.. చండి హోమం భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా జరిగిందని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సాయిబాబాను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురం విష్ణువర్ధన్ రెడ్డి, ప్రవీణ్, స్థానిక కాలనీవాసులు సాయి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలగిరిలో నవంబర్ 14న ధర్నా



**తిరుమలగిరి, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి):** తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో నవంబర్ 14న సామాజిక తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆమనగంటి సైదులు విలేకరుల సమావేశంలో తెలిపారు. అదిక వర్షాలు పడడం వల్ల వరదల్లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే, మున్సిపాలిటీ కేంద్రంలో అధికంగా కోతుల బెడద ఇప్పటికే వందమందికి పైగా గాయాలని హాస్పిటల్ పాలు అయినారు అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తిరుమలగిరిలో బస్ డిపో %ಡ% బస్టాండ్ లేక ప్రయాణికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు వారి సమస్యల దృష్టిలో పెట్టుకొని బస్టాండు పునర్మానిస్తూ డిపోను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ యొక్క సమావేశంలో ఏం, సైదులు, సిహెచ్ రాజ్ కుమార్ గౌడ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ కుటుంబాలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ కొనసాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి



**ఉప్పల్, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్):** గేటర్ హైదరాబాద్ బీసీ జనరల్ సెక్రటరీ రంజిత్ సింగ్, సామాజిక కార్యకర్త రవీందర్ సింగ్, రాహుల్ సింగ్ మరియు బృందం కలిసి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులుహా ఆర్. కృష్ణయ్యహా ని కలిసి బీసీ కుటుంబాలకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్ సమస్యపై చర్చించారు. ప్రతినిధి బృందం ఈ సందర్భంగా వారు పునరావృతమైన వినతుల తర్వాత కూడా విద్యుత్ కనెక్షన్లు తెంచివేయడం, ఏడీసీ చార్జీల వసూలు కొనసాగుతూనే ఉన్నాయని, జీహెచ్ఎంసీ అధికారులు సబ్సిడీ మీటర్లను గృహ వినియోగంగా కాకుండా కమర్షియల్‌గా పరిగణించి నోటీసులు జారీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇకముందు ఇదే అంశాన్ని రాష్ట్ర బీసీ నాయకుడు గడ్డం సాయి కిరణ్ కూడా ప్రస్తావించగా, ఆర్. కృష్ణయ్య ని కలవాలని తెలిపిన ఆయనకు, కృష్ణయ్యహా ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బీసీ కుటుంబాలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

## తిరుమలగిరిలో చిన్ని చికెన్ సెంటర్ ప్రారంభం




**తిరుమలగిరి, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి ):** తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో చిన్ని చికెన్ సెంటర్ ప్రారంభోత్సవాని ముఖ్య అతిథులుగా తిరుమలగిరి మార్కెట్ చైర్మన్ వై. చామంతి నరేష్,టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డిలు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. వారు మాట్లాడుతూ యువత పక్కదారి పట్టకుండా స్వయంకృషిగా ఎదిగే విధంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అలాంటి వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రొప్రైటర్ పెరుమళ్ళ జాన్సన్ మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన చికెన్ అందుబాటులో ఉంచుతామని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో,సంకేపల్లి నరోత్తం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు పేరాల వీరేష్ ,పత్తేపురం సుధాకర్, కందుకూరి బాబు,రవీందర్ ,షకీల్, వీరేష్,పాల్గొన్నారు


## రన్ ఫర్ యూనిటీ టూ కేర్ అండ్ విజేతలకు బహుమతులు అందించిన ఎస్సై ప్రభాకర్



**ఘట్కేసర్ నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని గురుకుల్ ఆవరణలో వాకర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సారా శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటీ 2కె పాల్గొని మొదటి మరియు రెండవ విజేతలకు బహుమతులను ఎస్సై ప్రభాకర్ చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై శేఖర్, ఎస్సై రాఘవేంద్ర, వాకర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతం చిలుకూరులో కార్పొరేట్ స్థాయి వైద్యశాల ఏర్పాటు అభినందనీయం.

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.



**నమస్తే హైదరాబాద్):** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల కేంద్రంలో శనివారం కాసాని దశరథ -యశోద వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో యశోద ట్రస్ట్ కార్పొరేట్ వైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా మన కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతం చిలుకూరులో కార్పొరేట్ స్థాయి వైద్యశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించాలని, పేదలకు నాణ్యమైన వైద్యమును అందించి, యశోద ట్రస్ట్ వైద్యశాల మంచి పేరు ప్రతిష్టలు తేవాలని వారు కోరారు. వైద్యులు పూర్తి వ్యాపార ధోరణితో కాకుండా సేవ దృక్పథంతో సేవలను అందించాలని అన్నారు. నాణ్యమైన వైద్య సేవలతో ప్రజలలో వైద్యశాల పేరును గణనీయముగా తేవాలని వారు అన్నారు. పేదలకు అందుబాటులో ఉండే వైద్యశాలలకు ప్రభుత్వం పక్షాన సహాయ సహకారాలు ఎల్లవేళలా అందుతాయని, మరియు అందిస్తారని, పరిసర ప్రాంతాల ప్రజలు వైద్య చాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వైద్యశాల నిర్వాకులు మాట్లాడుతూ, వైద్యశాలలో జనరల్ వ్యాధుల , యాక్సిడెంట్ కేసులు, చిన్నపిల్లల గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ, మహిళలకు ప్రసూతి, దీర్ఘకాలిక వ్యాధులు, బిపి, షుగర్, తోపాటు చర్మవ్యాధుల చికిత్స, అన్ని రకాల అధునాతన సదుపాయలతో ల్యాబ్ సదుపాయాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద ట్రస్ట్ హాస్పిటల్ యాజమాన్యం, కాసాని దశరథ - యశోద, వారి కుటుంబ సభ్యులు, చిలుకూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ కే. సొంద్ మియా , కోడారు బాబు, కడియాల వెంకటేశ్వర్లు, ఉట్టికూటి నాగయ్య, గర్నె శేషగిరిరావు, ఒట్టికూటి వెంకటేశ్వర్లు, అశోక్, ఉపేందర్, సురేష్, రావిలాల ఉత్తేజ్, మంగయ్య, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, బండి కాశయ్య, మరియు చిలుకూరు కాలవొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం కమిటీ చైర్మన్ కోడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హబ్సిగూడ మలబార్ గోల్డ్ షోరూంలో "మైన్ డైమండ్స్" షో ప్రారంభం

**ఉప్పల్, నవంబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** ప్రపంచంలో అతి పెద్ద జ్యూవెలరీ సంస్థ ఒకటైన మలబార్ గోల్డ్ %ఽ% డైమండ్స్ తమ హబ్సిగూడ షోరూంలో "మైన్ డైమండ్స్" షోని ప్రారంభించింది. మలబార్ గోల్డ్ %ఽ% డైమండ్స్ అతి వేగంగా పెరుగుతున్న నమ్మకమైన జ్యూవెలరీ బ్రాండ్ మలబార్ గ్రూప్ సంబందించిన మూలమైన సంస్థ. ఈ సంస్థ తమ హబ్సిగూడ షోరూంలో ప్రత్యేక వజ్రాభరణాల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ డైమండ్ షోని ముఖ్య అతిధులు, వినియోగదారులు, శ్రేయోభిలాషులు, మరియు మలబార్ గోల్డ్ %ఽ% డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు. ఈ డైమండ్ షోలో రోజూ ధరించే నగలు, వివాహ ఆభరణాలు, లైట్ వెయిట్ ఆభరణాలు, పురుషుల ఆభరణాల సముదాయాన్ని అందిస్తున్నారు. హబ్సిగూడ మలబార్ గోల్డ్ %ఽ% డైమండ్స్ షోరూంలో నవంబర్ 1 నుండి 5 నవంబర్, 2025 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందని షోరూం హెడ్ మహమ్మద్ జాసిల్ ఎంపీ
తెలిపారు. ఈ "డైమండ్స్ షో" సందర్భంగా ప్రతి కొనుగోలు పై ప్రత్యేక ఆఫర్లను పొందవచ్చునని తెలిపారు.

అన్ని బంగారు, అన్కట్ మరియు రత్నాభరణాల తరుగు చార్జీలపై 30% వరకు తగ్గింపు. వజ్రాభరణాల వజ్రాల విలువ పై 30% వరకు తగ్గింపు ఉదన్నారు. వినియోగదారులు కొనుగోలు చేయాలనుకున్న బంగారం విలువలో 10% ముందుగా చెల్లించి అడ్వాన్స్ బుకింగ్ సదుపాయాన్ని పొందవచ్చు. తద్వారా భవిష్యత్తులో పెరిగే బంగారం ధరల నుండి లబ్ది పొందవచ్చు. ఈ ఆఫరు ద్వారా నగలు కొనుగోలు చేసిన వారు, బుక్ చేసిన రోజు ధర లేదా కొనుగోలు చేసిన రోజు ధర, ఏ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించే సదవకాశం ఉందని షోరూమ్ హెడ్ తెలిపారు. మలబార్ గోల్డ్ %ఽ% డైమండ్స్ నిబద్ధతలో భాగంగా, తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది. ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు, నికర బరువు



మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి, ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ, పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారం మరియు వజ్రాల పై 100 శాతం విలువ. నూరు శాతం బి.ఐ.ఎస్ హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన హెచ్ యు ఐడి బంగారం, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఏ ధృవీకరించిన వజ్రాభరణాలు, బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుందని స్టోర్ హెడ్ మహమ్మద్ జాసిల్ ఎంపీ తెలిపారు.

## రామంతపూర్ జే ఎస్ పి ఎస్ ప్రభుత్వ హోమియో వైద్య కళాశాల ఆసుపత్రిలో రోగుల అటెండెన్స్, ఓ. పీ. పేషెంట్స్ కు భోజనం ఏర్పాట్లు

### – చైల్డ్ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



**ఉప్పల్, నవంబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ లోని జేఎస్పిఎస్ ప్రభుత్వ హోమియో మెడికల్ కాలేజ్ అనుబంధ ఆసుపత్రిలో రోగుల సహాయకులు, ఓ. పీ పేషెంట్స్ కు చైల్డ్ సపోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన సదుపాయాన్ని శనివారం నుంచి ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం లింగరాజు రోగుల సహాయకులకు, ఓపి పేషెంట్స్ కు శనివారం భోజనం అందజేసి కార్యక్రమాన్ని




ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. లింగరాజు మాట్లాడుతూ హోమియోపతి ఆసుపత్రిలో రోగులకు ప్రభుత్వం భోజనం అందిస్తుందని సహాయకులకు కూడా భోజనం అందించాలని, అలాగే ఆసుపత్రికి వచ్చే ఓ.పి. పేషెంట్స్ కు భోజనం అందించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. సోమవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం వరకు భోజన పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతిరోజు 100 మందికి భోజనం ఏర్పాటు చేసేందుకు చైల్డ్ సపోర్ట్ ఫౌండేషన్ ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ కే. కృష్ణమూర్తి, ఆసుపత్రి సూపరిండెంట్, చైల్డ్ సపోర్టు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మర్రిగూడ లో మెరుగైన భూగర్భ డ్రైనేజి వ్యవస్థే లక్ష్యంగా చర్యలు

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
-కాలని లో పర్యటించి అక్కడి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్, నవంబర్ 1 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడ కాలనీలో 14 లక్షల రూపాయలతో భూగర్భ డ్రైనేజీ పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రైల్వే ట్రాక్ పక్కన ఉన్నటువంటి డ్రైనేజి పైపు లైన్ సమస్య పరిష్కారం కొరకు ఎన్ ఎఫ్ సి



నుండి వస్తున్న కలుషిత వ్యర్థ జలాలు పరిష్కారం కొరకు తగిన చొరవ చూపాలని ఎమ్మెల్యే ని కాలనీ వాసులు కోరారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంబంధించిన రైల్వే మరియు ఎన్ ఎఫ్ సి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్, కాలనీ వాసులు వంగేటి సంజీవ రెడ్డి, పెద్ది సంజీవ రెడ్డి, బాల్ రెడ్డి, నరేష్, అంజిరెడ్డి, స్థానిక నాయకులు బోదసు లక్ష్మీనారాయణ, తండా వాసుగౌడ్, తిగుళ్ల శ్రీనివాస్, నాగరం బాబు, అల్లాడి కృష్ణ యాదవ్, చిన్న దుర్గయ్య, నాగేందర్, దీపక్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎరగాని నాగన్న గౌడ్ ని పరామర్శించిన హుజుర్నగర్ పట్టణ గౌడ సంఘం .



**నమస్తే హైదరాబాద్):** సూర్యాపేట జిల్లా హుజుర్నగర్ పట్టణ గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ ని శనివారం హుజుర్నగర్ పట్టణ గౌడ కుల పెద్దలు బెల్లంకొండ చిన్న వెంకటేశ్వర్లు (చిరంజీవి )హుజుర్నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ గౌడ్ రాజకీయ నాయకులు మరియు గౌడ గీత కార్మికులు మరియు కమిటీ సభ్యులు ఎరగాని నాగన్న గౌడ్ త్వరగా కోలుకోవాలని పరామర్శించారు ఇటీవల హైదరాబాద్ నాగోల్‌లోని యరగాని నాగన్న నివాసం వద్ద జరిగిన దురదృష్టకర ఘటనలో సదర్ దున్నపోతు గుద్దడంతో స్వల్ప గాయాలు అయ్యాయి. హాస్పిటల్‌లో చేర్చగా,శస్త్రచికిత్స (ఆపరేషన్) విజయవంతంగా పూర్తి అయ్యి డిశ్చార్జ్ అయ్యి హుజూర్ నగర్ లోని ఆయన నివాసానికి వచ్చారు... ఆయనను గౌడ కుల బంధువులు పరామర్శించి,భగవంతుని ఆశీస్సులతో పెను ప్రమాదం తప్పిందని త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా సేవలోకి అడుగు పెట్టాలని వారు ఈ సందర్భంగా కోరారు ...ఈ కార్యక్రమంలో గౌడ సొసైటీ కమిటీ సభ్యులు, బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ కొండా హరీష్ గౌడ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కోలా శ్రీనివాస్ టీడీపీ పార్టీ నాయకులు ఎలకా వెంకటేశ్వర్లు గౌడ్ గీత సొసైటీ వైస్ ప్రెసిడెంట్ బాలబోయిన సత్యనారాయణ గౌడ్, జై గౌడ్ సంఘం అధ్యక్షులు కేశగాని నాగేశ్వరావు దొంతగాని వెంకటేష్ గౌడ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సోమగాని నర్సింహా గౌడ్, బత్తిని ప్రసాద్ గౌడ్,ఐయల వెంకన్న గౌడ్, వల్లపుదాసు సాయన్న శ్రీను గౌడ్ బెల్లంకొండ సత్యనారాయణ గౌడ్ గండు పర్శురాములు గౌడ్ పుట్ట నర్సింహా కుక్కడపు రామకృష్ణ గౌడ్, గౌడ్,పుట్ట గోవింద్ గౌడ్ పుట్ట లక్ష్మీమయ్య,తదితర గౌడ కుల సభ్యులు ఎరగాని నాగన్న త్వరగా కోలుకొని ప్రజాసేవలు చేయాలనీ భగవంతుణ్ణి ప్రార్థించారు,

# హైదరాబాద్‌లో ప్రారంభమైన వేవ్స్ యానిమేషన్ బజార్- ఇండియా జాయ్-2025 8వ ఎడిషన్

**త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభం కానున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ (ఐఐసీటీ)**

**భారతీయ సినిమాకు పెరుగుతున్న పైరసీ ముప్పును ఎదుర్కోవడానికి అవిశ్రాంత కృషి**

**సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు**






**హైదరాబాద్, నవంబర్ 1 (నమస్తే హైదరాబాద్):** తెలంగాణ రాష్ట్రంలో గేమింగ్, యానిమేషన్, డిజిటల్ ఎంటర్‌టైన్‌మెంట్ పరిశ్రమల వృద్ధిని మరింత బలోపేతం చేయడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ (ఐఐసీటీ) ప్రాంతీయ కేంద్రాన్ని త్వరలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ జాజు శనివారం ప్రకటించారు.

హైటెక్స్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన వేవ్స్ యానిమేషన్ బజార్, ఇండియా జాయ్–2025 8వ ఎడిషన్ ప్రారంభ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన శ్రీ సంజయ్ జాజు... "దేశంలో మొట్టమొదటి సారిగా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ ను దేశవ్యాప్తంగా ప్రారంభిస్తున్నాం. త్వరలోనే ఒక శాఖను హైదరాబాద్‌లోనూ ఏర్పాటు చేస్తున్నాం" అని ప్రకటించారు.

ఏవీజీసీ రంగాన్ని ప్రోత్సహించడంలో తెలుగు చలనచిత్ర పరిశ్రమ సహకారాన్ని, తెలంగాణ ప్రభుత్వ ప్రయత్నాలను ప్రముఖంగా ప్రస్తావించిన శ్రీ సంజయ్ జాజు... భారత యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ (ఏవీజీసీ) వ్యవస్థకు కేంద్రంగా హైదరాబాద్ తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూనే ఉందన్నారు. ఇది దేశ సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదపడుతుందని శ్రీ సంజయ్ జాజు తెలిపారు. "దేశంలో మీడియా- వినోద రంగం వేగంగా విస్తరిస్తోంది. ఇది మన దేశ సాఫ్ట్ పవర్ వ్యక్తీకరణలో కీలకం" అని ఆయన వ్యాఖ్యానించారు.

గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రూపొందించిన వేవ్స్ కార్యక్రమాన్ని గురించి శ్రీ సంజయ్ జాజు మాట్లాడుతూ... ఈ కార్యక్రమం సృజనాత్మకత, డిజిటల్ ఆవిష్కరణల్లో దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుపుతుందన్నారు. "భారతీయ సినిమా, సృజనాత్మక సాంకేతికతను ముందుకు నడిపించడంలో దక్షిణ భారతం... ముఖ్యంగా హైదరాబాద్ కీలక పాత్ర పోషిస్తుంది. ప్రపంచ స్థాయి స్టూడియోలు, ఆవిష్కరణలు, కళాత్మక నైపుణ్యాన్ని ప్రోత్సహించే విధానపరమైన ప్రణాళికల మద్దతుతో అనేక పాన్-ఇండియా సినిమాలు హైదరాబాద్ నుంచి వచ్చాయి" అని ఆయన తెలిపారు. ఐపీఎల్ భారత క్రికెట్టును మార్చివేసినట్లే, వేవ్స్ కార్యక్రమం సృజనాత్మకతను సాంకేతికతతో అనుసంధానించడం ద్వారా... సహకారం, ఆవిష్కరణల కోసం ప్రపంచస్థాయి వేదికను అందించడం ద్వారా... భారతీయ చలనచిత్ర పరిశ్రమలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉందని ఆయన అన్నారు.

మీడియా–వినోద రంగంలో అంకురసంస్థల ఇంక్యుబేషన్, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ (ఐఐసీటీ), టీ-హబ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది.

కంటెంట్ సృష్టికర్తలను కొనుగోలుదారులు, ఓటీటీ వేదికలతో అనుసంధానించే ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్ అయిన వేవ్స్ బజార్‌ను ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ సంజయ్ జాజు ప్రారంభించారు. సృష్టికర్తలు తమ పని ద్వారా లాభపడేందుకూ, సాధికారత కల్పిస్తూ... పరిశ్రమ వృద్ధిని వేగవంతం చేయడం ఈ వేదిక లక్ష్యం.

అనంతరం తెలుగు, మలయాళ చిత్ర నిర్మాతలతో నిర్వహించిన ఐఎఫ్ఎఫ్ఐ రౌండ్ టేబుల్ సమావేశానికి శ్రీ సంజయ్ జాజు అధ్యక్షత వహించారు. ఐఎఫ్ఎఫ్ఐ-2025 కోసం జపాన్‌ను భాగస్వామ్య దేశంగా ప్రకటించారు. రాబోయే వేవ్స్ కార్యక్రమం సృజనాత్మకత, సాంకేతికతను సమగ్రపరచడం ద్వారా భారతీయ సినిమాను పూర్తిగా మార్చివేస్తుందని ఆయన అన్నారు. భారతీయ సినిమాకు పెరుగుతున్న పైరసీ ముప్పును ఎదుర్కోవడానికి సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అవిశ్రాంతంగా కృషి చేస్తోందని ఆయన పునరుద్ఘాటించారు. బహుభాషా చలనచిత్రాల సర్టిఫికేషన్ కోసం దరఖాస్తు ప్రక్రియను మరింత క్రమబద్ధీకరించడానికి, సరళీకృతం చేయడానికి మంత్రిత్వ శాఖ కొత్త వ్యవస్థను ప్రవేశపెడుతోందన్నారు.

వేవ్స్ యానిమేషన్ బజార్, ఇండియా జాయ్–2025 కార్యక్రమాలను సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహిస్తున్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమం చలనచిత్రాలు, ఇ–స్పోర్ట్స్, వీఎఫ్ఎక్స్, యానిమేషన్, ఓటీటీ, కామిక్స్, అభివృద్ధి చెందుతున్న ఇతర డిజిటల్ వినోద రంగాల్లో భారత సృజనాత్మక ఆర్థిక వ్యవస్థను ప్రదర్శిస్తుంది.

తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్, నిర్మాత శ్రీ దిల్ రాజు నటుడు శ్రీ తేజ సజ్జా... టీవీఏజీఏ, తెలుగు సినీ పరిశ్రమలకు చెందిన పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అటవీశాఖలో పోలోజు కృష్ణమాచారి సేవలు ప్రశంసనీయం..

**చీఫ్ కంజర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ ఆఫీసర్ భద్రునాయక్ వెల్లడి**

**నమస్తే హైదరాబాద్ :** హనుమకొండ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి పి.ఆర్ రెడ్డి భవన్లో అటవీశాఖలో డిప్యూటీ సీఎఫ్,ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ భద్రాద్రిలో పోలోజు కృష్ణమాచారి గత 33 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఆత్మీయ సన్మాన సభనుఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ భద్రాద్రి సిబ్బందిభద్రాద్రి సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. ఈ పదవీ విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథిగా చీఫ్ కంజర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్స్ భద్రాద్రి, వరంగల్ సర్కిల్ భద్రునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రునాయక్ మాట్లాడుతూ అటవీశాఖలో పోలోజు కృష్ణమాచారి చేసిన సేవలను ప్రశంసించారు. అటవీ సంపదను కాపాడటానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. అటవీశాఖ ఉద్యోగులు అటవీశాఖకు కృష్ణమాచారి చేసిన సేవలను గుర్తించి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలోజు కృష్ణమాచారి,స్వరూప దంపతులను పాల్వంచ,కిన్నెరసాని, భద్రాచలం,మణుగూరు,సత్తుపల్లి,వరంగల్,గూడూరు, కొత్తగూడెం, మహబూబాబాద్, ఇల్లందు డిస్ట్రిక్ ఫారెస్టు ఆఫీసర్లు, ఫారెస్ట్ డివిజనల్ అధికారులు,ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్లు,భద్రాద్రి సర్కిల్ డివిజన్ అధికారులు,సిబ్బంది పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలలతో, పూలమాలలతో, శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అటవీశాఖలో అడవుల సంరక్షణ కోసం అంకితభావంతో ఎనలేని కృషిచేసి,అందరి మన్ననలను పొందిన, స్నేహశీలి, నిగర్వి, నిరాడంబరుడు కృష్ణమాచారికి పదవీ విరమణతో ప్రజాసేవలో మరింత బాధ్యత పెరిగిందని పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో మైలురాయిల్లో ఒకటని, ఈ పదవి విరమణ అభినందన సభ జీవితంలో ఎన్నో తీపి గుర్తులను అందిస్తుందని, ఇక నుండి కుటుంబసభ్యులతో, స్నేహితులతో సంతోషకరమైన జీవితాన్ని కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖలో పోలోజు కృష్ణమాచారి సేవలు ప్రశంసనీయం..

చీఫ్ కంజర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ ఆఫీసర్ భద్రునాయక్ వెల్లడి

నమస్తే హైదరాబాద్ : హనుమకొండ జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి పి.ఆర్ రెడ్డి భవన్లో అటవీశాఖలో డిప్యూటీ సీఎఫ్,ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ భద్రాద్రిలో పోలోజు కృష్ణమాచారి గత 33 సంవత్సరాలుగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా ఆత్మీయ సన్మాన సభనుఫ్లయింగ్ స్క్వాడ్ డివిజన్ భద్రాద్రి సిబ్బందిభద్రాద్రి సర్కిల్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అట్టహాసంగా నిర్వహించారు. ఈ పదవీ విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథిగా చీఫ్ కంజర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్స్ భద్రాద్రి, వరంగల్ సర్కిల్ భద్రునాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రునాయక్ మాట్లాడుతూ అటవీశాఖలో పోలోజు కృష్ణమాచారి చేసిన సేవలను ప్రశంసించారు. అటవీ సంపదను కాపాడటానికి ఎనలేని కృషి చేశారని తెలిపారు. అటవీశాఖ ఉద్యోగులు అటవీశాఖకు కృష్ణమాచారి చేసిన సేవలను గుర్తించి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలోజు కృష్ణమాచారి,స్వరూప దంపతులను పాల్వంచ,కిన్నెరసాని, భద్రాచలం,మణుగూరు,సత్తుపల్లి,వరంగల్,గూడూరు, కొత్తగూడెం, మహబూబాబాద్, ఇల్లందు డిస్ట్రిక్ ఫారెస్టు ఆఫీసర్లు, ఫారెస్ట్ డివిజనల్ అధికారులు,ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్లు,భద్రాద్రి సర్కిల్ డివిజన్ అధికారులు,సిబ్బంది పెద్ద ఎత్తున తరలివచ్చి గజమాలలతో, పూలమాలలతో, శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ అటవీశాఖలో అడవుల సంరక్షణ కోసం అంకితభావంతో ఎనలేని కృషిచేసి,అందరి మన్ననలను పొందిన, స్నేహశీలి, నిగర్వి, నిరాడంబరుడు కృష్ణమాచారికి పదవీ విరమణతో ప్రజాసేవలో మరింత బాధ్యత పెరిగిందని పదవీ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో మైలురాయిల్లో ఒకటని, ఈ పదవి విరమణ అభినందన సభ జీవితంలో ఎన్నో తీపి గుర్తులను అందిస్తుందని, ఇక నుండి కుటుంబసభ్యులతో, స్నేహితులతో సంతోషకరమైన జీవితాన్ని కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నలంద.ఇన్స్టిట్యూషన్స్ లో ఘనంగా ఫ్రెషర్స్ డే నిర్వహణ

**ఘనంగా నిర్వహించిన కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ**

**ప్రతి విద్యార్థి విద్యపై మక్కువతోనే అత్యున్నత స్థానానికి ఎదగాలి: సమ్మి గౌడ్ చిలువేరు**

**ముఖ్య అతిథిగా హాజరైన చిలువేరు సమ్మయ్య గౌడ్**






**నమస్తే హైదరాబాద్):** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నలంద డిగ్రీ, పారామెడికల్ కాలేజ్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే శనివారం ఆర్థి గార్డెన్ లో కళాశాల కరస్పాండెంట్ డోలి సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా డోలి సత్యనారాయణరావు మాట్లాడుతూ... డిగ్రీ ప్రథమ విద్యార్థులకు వెల్ కమ్ తెలియజేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు విద్యపై ఏ విధంగా ఇష్టాన్ని ఏర్పరచుకొని అత్యున్నత స్థానాన్ని అధిరోహించడానికి విద్యాపరంగా ఏ విధంగా చదవాలో తెలుపుతూ ప్రతి ఒక్క విద్యార్థి విద్యతోనే తన జీవితంలో ఉన్నత స్థానాన్ని చేరడానికి కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమ్మి గౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ. విద్యార్థులకు ఫ్రెషర్స్ డే శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులందరూ వారు అనుకున్న స్థానాన్ని చేరాలంటే చదువుతోపాటు సంస్కారాన్ని అలవర్చుకొని ముందడుగు వేయాలని అన్నారు అదేవిధంగా వారి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి మెదులుకోవాలని ఒక లక్షయాన్ని ఏర్పరచుకొని దాన్ని సాధించే విధంగా ముందుకు సాగాలని జీవితంలో ప్రతి విద్యార్థి తన కుటుంబంతో పాటు సమాజ శ్రేయస్సుకు పాటుపడే విధంగా అత్యున్నత స్థానాలను చేరడానికి తన ఉన్నతమైన విద్యా దోహదపడుతుందని అన్నారు చదువు ప్రతి విద్యార్థికి సంపాదనే కాకుండా నిరుపేదల కు అండగా నిలబడే విధంగా మీ చదువులు ఉపయోగపడాలని అన్నారు. మీరు చదువుతున్నటువంటి నలంద డిగ్రీ పారామెడికల్ కాలేజీలకి ఇంకా అత్యున్నతమైన గుర్తింపును తెచ్చే విధంగా మంచి ర్యాంకులు సాధించి మీ తల్లిదండ్రులకు,మీ కరస్పాండెంట్ కి,మీ ఉపాధ్యాయులకు, మంచి పేరు తేవాలని అన్నారు. అనంతరం కళాశాల యజమాన్యం వచ్చిన అతిథులను శాలువాలతో సత్కరించి వారి అమూల్యమైన మాటలను విద్యార్థులకు అందజేసినందుకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాలడైరెక్టర్ డోలి సాధన సత్యనారాయణ, వై కృష్ణ ప్రసాద్, గర్ల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సాధానందం, బుర్ర గోవర్ధన్,తెలంగాణ ఉద్యమకారులు చాగంటి కిషన్, రచయిత, ఉపాధ్యాయులు మల్లేశం,కళాశాల యజమాన్యం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.



**నమస్తే హైదరాబాద్)** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం, మన కోదాడ శాసనసభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి శనివారం సుడిగాలి పర్యటనతో నియోజకవర్గంలో పలు ప్రదేశాలలో పలు శుభకార్యాలలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ముందుగా హుజూర్నగర్ బైపాస్ లో గల రామస్వామి గుట్ట లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం చిలుకూరు మండల కేంద్రంలో యశోద ట్రస్ట్ వైద్యశాల ప్రారంభోత్సవం, కోదాడ ఆర్ఎస్వి ఫంక్షన్ హాల్ లో తొలి వెలుగు జర్నలిస్ట్ భార్గవ్ వివాహ కార్యక్రమమునకు హాజరై వారిని ఆశీర్వదించి, కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నియోజకవర్గ స్థాయిలో 192 మంది లబ్ధిదారులకు 1 కోటి 93 లక్షల 2 వేల 156 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, చెక్కులను పంపిణీ చేశారు. అనంతగిరి మండలం 28 మందికి, చిలుకూరు మండలం 22 మందికి, కోదాడ మండలం 72 మందికి, మునగాల మండలం 16 మందికి, నడిగూడెం మండలం 43 మందికి, మోతే మండలం 11మందికి, చెక్కులను అందజేశారు. మరియు కోదాడ పరిధిలో గల సీతారాం ఫంక్షన్ హాల్లో వివాహ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ విధంగా పలు శుభకార్యాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గస్థాయి వివిధ హోదాలలో ఉన్న మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రస్తుత ప్రతినిధులు, ప్రభుత్వాధికారులు, పోలీసు శాఖ వారు, పాత్రికేయ మిత్రులు, కోదాడ మున్సిపాలిటీ మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ వార్డ్ కౌన్సిలర్స్, మండల స్థాయిలో వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకాన్ హాస్పటల్లో యూరాలజీ మెగా హెల్త్ క్యాంప్

**నమస్తే హైదరాబాద్)** నల్గొండ పట్టణం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ వెనకాల, శ్రీకృష్ణ టెంపుల్ ప్రక్కన ఆర్టీసీ కాలనీ ప్రారంభ తేదీ నవంబర్ 1 /11/2025 నుంచి 30/11/2025 వరకు యూరాలజీ మెగా హెల్త్ క్యాంపు కిడ్నీ వైద్య నిపుణులు డాక్టర్ జమాల్ షేక్ పర్యవేక్షణలో ఓపి సేవలు ఉచితంగా చూడబడును పట్టణంలో ఐకాన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో మెదడు, వెన్నెముక మరియు కిడ్నీ వైద్య నిపుణులు అనుభవం కలిగిన డాక్టర్లచే ఐకాన్ హాస్పిటల్ లో ఈ యొక్క సేవలు చూడబడునని. ఈ సేవలే కాకుండా కిడ్నీలో రాళ్లు,, ప్రోస్టేట్ మరియు మూత్ర సంబంధిత అన్ని ఆపరేషన్లు ఉచితంగా చూడబడునని తెలిపారు. సిటీ స్కాన్ అంచనా విలువ 6,000 రూపాయల నుంచి కేవలం 1500 రూపాయలు మాత్రమే తీసుకోబడునని, సి.బి.పి అంచనా విలువ 1200 రూపాయల నుంచి డిస్కౌంట్ ?100 రూపాయలు అమ్మాయిలు మాత్రమే అల్ట్రాసౌండ్ పరీక్షల విలువ 1500 రూపాలు ఉండగా కేవలం 400 రూపాయలు మాత్రమే తీసుకోబడును అని, ప్రోస్ట్రేట్ పరీక్ష అంచనా విలువ 1500 ఉండగా కేవలం 500 మాత్రమే తీసుకోబడునని ఈ యొక్క సద్వినియోగం గ్రామీణ,, పట్టణ,, ప్రజలు ఉచిత ఓపి సేవలను సద్వినియోగం చేసుకోవాలని భవిష్యత్తులో మూత్ర సమస్యలపై సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.




# బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా



**నమస్తే హైదరాబాద్ :** హనుమకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం కాజీపేట మండలంలో వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపిఎస్ అధికారి, శ్రీ కే ఆర్ నాగరాజు, ఆదేశాల మేరకు మొ%శీ%థా తుఫాన్ కారణంగా భారీ వర్షాలకు, మడికొండ శివాలయం వీధిలో గల, చింతగట్టు సుజాత, కుమారస్వామి గౌడ్, పెంకుటిల్లు వర్షానికి పూర్తిగా కూలిపోయింది, ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా. 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్, 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల నాగరాజు, ఎమ్మెల్యేతో, మాట్లాడి బాధిత కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు.

# యువజన కాంగ్రెస్ నాయకుని వివాహావేడుకలో పాల్గొన్న యువజన అర్బన్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్





**నమస్తే హైదరాబాద్ :** బీమరం తులసి గార్డెన్ లో జరిగిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి మరియు వరంగల్ అర్బన్ జిల్లా ఇన్చార్జి భూక్యా అశ్విన్ రాథోడ్, రావణ్య ల వివాహ వేడుకలో పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ ఈ కార్యక్రమంలో కేఆర్ దిలీప్ రాజ్ వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వాములకు అన్నదానాలు పుణ్య కార్యాలు.

**ఆధ్యాత్మికత కు ప్రతీక కార్తీక మాసం.**

**అయ్యప్ప మాల ధారణలతో ఆధ్యాత్మికత, ఆరోగ్యం, సత్ప్రవర్తన, కలగాలి**

**అయ్యప్ప స్వాముల దీక్షలు విజయ వంతం కావాలి.**

**కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు.**



**నమస్తే హైదరాబాద్ :**సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో గల గోపిరెడ్డి నగర్ లోని రావెళ్ల కృష్ణారావు నివాసం లో అయ్యప్ప స్వాములకు అన్నదానం. అయ్యప్ప స్వాములకు అన్నదానాలు పుణ్య కార్యాలు అనీ కోదాడ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణా రావు అన్నారు. శని వారం కోదాడ పట్టణం లోని గోపిరెడ్డి నగర్ లో వారి నివాసంలో కృష్ణారావు దంపతులు అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రావెళ్ల కృష్ణారావు మాట్లాడుతూ, ఆధ్యాత్మికత కు ప్రతీక కార్తీక మాసం అన్నారు. అయ్యప్ప మాల ధారణలతో ఆధ్యాత్మికత, ఆరోగ్యం , సత్ప్రవర్తన కలుగుతుందన్నారు. సమాజ శ్రేయస్సు కోసం అధ్యాత్మిక కార్యక్రమాలు దోహద పడతాయన్నారు. అయ్యప్ప స్వామి దీవెనల తో స్వాములందరి దీక్ష లు విజయ వంతం కావాలన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహకారం వుంటుందన్నారు. కాగా కృష్ణారావు దంపతులు స్వాములకు పండ్లు, ఫలాలు, అందజేసి పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పలువురు స్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ నష్టంపై ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు రైతులకు భరోసా...

*సీఎం ప్రకటించిన ఎకరాకు 10,000 ఆర్థిక సహాయం నష్టపోయిన ప్రతి రైతుకు అందిస్తాం ఎమ్మెల్యే నాగరాజు...*

*మొంథా తుఫాన్ కారణంగా నష్టపోయిన రైతులు, ప్రజలకు అండగా ఉంటామని, ప్రభుత్వం తక్షణమే సహాయక చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు భరోసా ఇచ్చారు*









**నమస్తే హైదరాబాద్ :** పర్వతగిరి మండల పరిధిలోని సోమారం మరియు వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద, కట్ర్యాల గ్రామాల్లో తుఫాన్ ధాటికి ఇండ్లు, పంటలు నష్టం వాటిల్లిన పొలాలను నేడు క్షేత్రస్థాయిలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరిశీలించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన ఎకరాకు ?10,000 ఆర్థిక సహాయం నష్టపోయిన ప్రతి రైతుకు అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారులు పారదర్శకంగా పనిచేసి ప్రతి రైతుకు పరిహారం అందేలా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఎకరాకు 10,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. వెంటనే నష్టపోయిన రైతులు ,కౌలు రైతులకు కూడా పరిహారం అమలు అవుతుందని ఎవ్వరు అధైర్య పడొద్దని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.. ఈ ఆర్థిక సహాయం వరి, పత్తి పంటల రైతులకు తక్షణ ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. మరియు 56,54 వ డివిజన్ ప్రజలను తుఫాన్ కోలుకోలేని దెబ్బకొట్టిందని గుర్తు చేసుకున్నారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేసి నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను అర్థం చేసుకుంటేనే ప్రభుత్వ సహాయం సమర్థవంతంగా అందించడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. అందుకోసమని సీఎం రేవంత్ రెడ్డి వరద బాధితులను పరామర్శించేందుకు వస్తే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మెదడు లేని నాయకుడు కాంగ్రెస్ అసమర్థ పాలన అని అంటున్నారని వారికి కొంచమైన సిగ్గుండాలని ప్రకృతి విలయాన్ని ఎవ్వరు ఆపలేరని వారు అర్థం చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం లా మాటలు ఇచ్చి తప్పించుకునే ప్రభుత్వం మాది కాదని చేతల ప్రభుత్వం కాబట్టే తక్షణమే సహాయం ప్రకటించి నష్టపోయిన ప్రతి ఇంటిని ప్రతి ఒక్క కుటుంబాన్ని, రైతులు,కౌలు రైతులకు సైతం ఆదుకుంటామని తెలిపారు. సిగ్గులేని నాయకులు ప్రకృతి విలయాన్ని కూడా రాజకీయం చేయాలనుకోవడం సిగ్గుమాలిన పని అని హెద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జాటోతు శ్రీనివాస్ నాయక్, పోశాల వెంకన్న గౌడ్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకాంతం,సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# నూతన వధూవరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలిపిన





**నమస్తే హైదరాబాద్ :** బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ,జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం,ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య. ఈ రోజు వర్ధన్నపేట మండలం వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన జేల్లా పౌడి – కొమురమ్మ గార్ల కుమారుడు, జెల్ల రాజు – గీతాంజలి, వివాహ మహోత్సవ కార్యక్రమానికి,మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కుల్ల యాకంతం,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరకుడు వెంకటయ్య , ఇల్లంద టెంపుల్ చైర్మన్ మైదం బుచ్చి మల్లు, ఐనవోలు టెంపుల్ డైరెక్టర్ గుం టి కుమార స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, ల్యాబర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు చిదుముల్ల భాస్కర్ కర్ర శ్రీనివాస్ రెడ్డి,,గొట్టం చిరంజీవి,బండ వెంకన్న , మెరుగు రమేష్, బక్కతల లింగరాజ్,లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# నల్గొండలో ఆర్వి టీవీఎస్ రెండవ వార్షికోత్సవం

## – ముఖ్యఅతిథిగా నల్గొండ ఆర్టీవో లావణ్య

**నమస్తే హైదరాబాద్ :** నల్గొండలోని ఆర్వీ టీవీఎస్ షోరూంలో దసరా–దీపావళి పండుగల సందర్భంగా రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బంపర్ లక్కీ డ్రా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్గొండ ఆర్టీవో లావణ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆర్వీ టీవీఎస్ లో వాహనాలు కొనుగోలు చేసిన కస్టమర్ల కోసం ఈ లక్కీ డ్రాను నిర్వహించారు. ముఖ్య అతిథులు లక్కీ డ్రా తీసి విజేతలకు బహుమతులు అందజేశారు. లావణ్య మాట్లాడుతూ, టీవీఎస్ సంస్థ కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తోందని, ముఖ్యంగా రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డీలర్‌షిప్ యాజమాన్యం పండుగ ఆఫర్లను వినియోగించుకున్న కస్టమర్లకు ధన్యవాదాలు తెలిపారు. లక్కీ డ్రాలో ముఖ్య బహుమతిగా ఒక టీవీఎస్ జూపిటర్ వాహనాన్ని ఉంచారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో షోరూమ్ యాజమాన్యం, మేనేజ్‌మెంట్ మరియు కీలక సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు. షోరూమ్ యజమాని: చైతన్య రెడ్డి సేల్స్ టీమ్ మేనేజర్ రవితేజ




సర్వీస్ టీమ్ మేనేజర్ ఇమ్రాన్ జనరల్ మేనేజర్ మాకమల్ల శివ కుమార్ మేనేజర్ యాదగిరి వీరితో పాటు ఇతర సిబ్బంది మరియు కస్టమర్‌లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ కారణంగా వాగులో కొట్టుకుపోయి మరణించిన బక్క శ్రావ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు...







**నమస్తే హైదరాబాద్ :**మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన అకాల వర్షాల కారణంగా జఫర్గడ్డ శంకర్ తండ సమీపంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తుండగా, వాగు దాటే ప్రయత్నంలో వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన బక్క శ్రావ్య దురదృష్టవశాత్తు వాగులో కొట్టుకుపోయి మృతి చెందింది.
ఈ ఘటనపై బాధ వ్యక్తం చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు నేడు ఆమె నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.
ఈ సందర్భంగా బక్క శ్రావ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ఆర్థిక, నైతికంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు...
అనంతరం కోనారెడ్డి పేట చెరువు నిండి అలుగు పోస్తున్న సందర్భంగా నాయకులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు చెరువు అలుగు ప్రాంతాన్ని పరిశీలించారు...ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, సీనియర్ నాయకులు చోటు వలి,పోశాల వెంకన్న,అక్బర్, గ్యాదరీ భాస్కర్, యూత్ నాయకుడు కుల్లా యాకాంతం,రాజు, మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని,కలెక్టర్ స్నేహ శబరీష్







**నమస్తే హైదరాబాద్** ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా,సేంద్రియ వ్యవసాయం,చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.హనుమకొండ పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళావేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ తో కలిసి ఎమ్మెల్యే నాయిని ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుందన్నారు.గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేడు మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవన్నారు.ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయని, వినియోగదారులకు నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల నుండే పొందగలరని తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే,కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు,చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు.వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు,చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు. అనంతరం పబ్లిక్ గార్డెన్ లో స్టాల్స్ ఏర్పాటు చేసిన కృపా ఆక్యు పేజర్ అండ్ ఆక్యుపంచర్ ఆయుర్వేదిక్ నిర్వాహకులు ప్రభాకర్,రికార్డ్ మిల్లెట్ హబ్ నిర్వాహకులు ప్రోపరేటర్ కుసుమ కవిత కుసుమ సురేష్ మీడియాతో మాట్లాడారు.

# ప్రజల వద్దకే ప్రజా పాలన వస్తుంటే జీర్ణించుకోలేని బీఆర్ఎస్





**నమస్తే హైదరాబాద్** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేరువ అవుతూ ప్రజా పాలనను నేరుగా గ్రామస్థాయికి తీసుకెళుతుంటే బీఆర్ఎస్ నేతలు అసహనం వ్యక్తం చేయడం దురదృష్టకరం అని అయినవోలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బరిగల భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ
ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం అంటే ఇదేనని కాంగ్రెస్ ప్రభుత్వం నిరూపిస్తోందన్నారు.
ప్రజా పాలనకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తూ ప్రతి గ్రామంలో అధికారులను అందుబాటులో ఉంటున్నారని, బిఆర్ఎస్ పాలనలో ప్రజలు, అధికారులు, నేతలను కలవడం కూడా కష్టమయ్యేదని ఈ సందర్భంగా గుర్తు చేశారుప్రజలకు చేరువైన పాలన జీర్ణించుకోలేక టిఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పునరుద్ధరించి ప్రతి గ్రామానికి మంజూరు చేసిందన్నారు.బిఆర్ఎస్ పాలనలో మాటలతో ప్రజలు మభ్యపెట్టారు తప్ప ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని, దీనికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీని అమలు చేసి రైతుల భారాన్ని తగ్గించిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నాలుగు దఫాలుగా వాయిదా వేసి రైతులను మోసం చేసిందన్నారు.ఫలితంగా అప్పుల భారంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని చెప్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత కరెంట్‌ను నిరంతరంగా అందిస్తోందన్నారు.బిఆర్ఎస్ పాలనలో మహిళల పేరు మీద ప్రచారం మాత్రమే, కానీ సదుపాయాలు లేవు అని,యువత %-% ఉద్యోగాలు
కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు జారీ చేసి నియామక ప్రక్రియను వేగవంతం చేసింది, బిఆర్ఎస్ కాలంలో పేపర్ లీకులు, వాయిదాలు, నిరుద్యోగుల నిరసనలు మాత్రమే జరిగాయని గుర్తు చేశారు.విద్య మరియు విద్యార్థుల సంక్షేమం
కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థి రుణ సాయం వంటి పథకాలను బలపరుస్తోంది.
బిఆర్ఎస్ పాలనలో ఫీజు బకాయిలతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాజకీయ శూన్యత



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం కరీంనగర్‌లోని వీ పార్క్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రజల సమస్యలను దగ్గర నుంచి తెలుసుకోవడం కోసమే జనంబాట కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. తాను వాళ్ల, వీళ్ల బాణాన్ని కాదని తెలంగాణ ప్రజల బాణాన్ని అని అన్నారు. జనం బాట పూర్తయిన తర్వాత మా కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ప్రజల తరఫున పోరాడాల్సిన పార్టీలు ఆ పనిచేయటం లేదన్నారు. తమ ప్రాధాన్యం ప్రజల సమస్యలు తీర్చటమే, మేము ప్రజల గొంతుకగా మారుతామని అన్నారు. ఇప్పుడు ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ ఎన్నికలో బిజీగా ఉన్నాయన్నారు. మొంథా తుపానుతో రైతులు నష్టపోయిన పట్టించుకోవడం లేదన్నారు. జాగృతి రాజకీయ వేదికేనని చాలా సందర్భాల్లో రాజకీయాలు మాట్లాడామన్నారు. మోదీ కార్మికుల హక్కులను కాలరాస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చేయాల్సినంత పోరాటం చేయలేదని ఆరోపించారు. రైతు చట్టాల గురించి మాట్లాడిన రాహుల్ గాంధీ లేబర్ చట్టాల గురించి మాట్లాడలేదన్నారు. మోదీ కారణంగా కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. లోకల్ బాడీ ఎన్నికల సమయంలోనే ఏం చేయాలన్నది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో మాకు ఎలాంటి స్టాండ్ లేదని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి మండలిలోలో తాను మాట్లాడితేనే సీఎం రూ.700 కోట్లు ఇచ్చారని తెలిపారు. ప్రతి నెల నిధులు విడుదల చేస్తామని చెప్పి ఇపుడు విడుదల చేయటం లేదన్నారు. స్కూల్స్, కాలేజ్ యాజమాన్యాలు ఆందోళన చేస్తే వారికి మద్దతుగా ఉంటామని తెలిపారు. స్కూల్స్ బంద్ కాకుండా పోరాటం చేస్తామని, లేదంటే చదువుకునే ఆడపిల్లలే నష్టపోతారని వాపోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 23 మంది సీఎంలు అయితే ఒక్క బీసీ గానీ, మహిళ గానీ ఎందుకు సీఎం కాలేదన్నారు. అన్ని ప్రాంతాలు తిరిగి ప్రజల అభిప్రాయం తీసుకొని కార్యాచరణ తీసుకుంటామన్నారు. తన రాజీనామాను అనుమతించాలని కోరినట్లు తెలిపారు. వీలైనంత తొందరగా సామాజిక తెలంగాణ, బీసీ రిజర్వేషన్లు పూర్తి కావాలని కోరుకుంటు న్నామన్నారు. నియోజకవర్గాల పునర్విభజనతో మహిళలకు మేలు జరుగుతుం దని, తెలంగాణలో 69 మంది మహిళ ఎమ్మెల్యేలు అవుతారని అన్నారు. కచ్చితంగా దగాపడ్డ ఉద్యమకారులను అక్కున చేర్చుకుంటామన్నారు. పేదవాడికి విద్య, వైద్యం, ఫీజు రీయింబర్స్‌మెంట్ అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి మోదీ కార్మికుల విషయంలో నల్ల చట్టాలు తెచ్చినా సరే మనం స్పందించలేదని ఆరోపించారు. ఆర్టీసీ, సింగరేణి కార్మికులకు నష్టం జరిగే విధంగా చట్టాలు చేశారని ఆరోపించారు. గతంలో కేసీఆర్ సహకారంతో సింగరేణిలో కార్మికుల హక్కులను కాపాడుకున్నామని తెలిపారు.గ్రానైట్ ఆదాయాన్ని జిల్లా అభివృద్ధికి వినియోగించాల్సిన అవసరముందన్నారు. హుజురాబాద్, మానకొండూరులో ఏ రోడ్ చూసినా అధ్వాన్నంగా తయారైందన్నారు. పనులు ఎప్పుడు పూర్తవుతాయో బండి సంజయ్ గారు చెప్పాలన్నారు. తుఫానుతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ పనులు పూర్తికావడం లేదన్నారు. సమావేశంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్.రూప్‌సింగ్, రాష్ట్ర కార్యదర్శి జాడి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి




**నమస్తే హైదరాబాద్ :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతు లు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల దళారులను నమ్మి మోసపోవద్దని ఆయన రైతులకు సూచించారు. మార్కెటింగ్ ఆధ్వ ర్యంలో జగిత్యాల రూరల్ మండ లం లక్ష్మీపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని శనివారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ దాదాపు పూర్తి కావచ్చిందని, నిధుల సమస్య వల్ల ఆలస్యం జరిగిందన్నారు. రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. మక్కలు మద్దతు ధర రూ.2,400 ఉందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయిం చాలని రైతులకు సూచించారు. అకాల వర్షాల వల్ల పంటలు దెబ్బతినడం చాలా బాధాకర మన్నారు. జగిత్యాల నియోజక వర్గంలో అత్యధిక సామర్థ్యం గోదాంల ఏర్పాటు, మార్క్‌ఫెడ్, ఎప్‌సీఐ, వేర్‌హౌస్ గోదాంలతో యూరి యా కొరత లేకుండా కృషి చేశానని ఎమ్మెల్యే తెలిపారు. మాక్స్ ద్వారా కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కొలుగూరి దామోదర్‌రావు, నక్కల రవీందర్‌రెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, గంగన్న, జాన్, బాలముకుందం, నారాయణరెడ్డి, చంద్రరెడ్డి, రత్నా కర్‌రెడ్డి, రవి, రాజేష్, రైతులు తిరుపతిరెడ్డి, గంగన్న పాల్గొన్నారు.

### నల్గొండ లో పంపుకిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్లో హ్యాపీ హాలోవిన్ కార్యక్రమం-

**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ పట్టణం శివాజీ నగర్ మున్సిపల్ పార్క్ సమీపంలో పంపుకిన్ ప్యాచ్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ లో శనివారం హ్యాపీ హాలోవిన్ కార్యక్రమాన్ని ఉరీనా సుల్తానా ప్రిన్సిపాల్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు చిన్నపిల్లల యొక్క మానసిక, భౌతికంగా బలపడడానికి, ఆడుతూ పాడుతూ ఒత్తిడి లేని నేను అందించడం, తమ తమ ఆట పాటల ద్వారా సృజనాత్మకతను వెలికి తీయడం, భవిష్యత్తులో మరిన్ని లెర్నింగ్ బై డూయింగ్ అని నినాదంతో మరిన్ని కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహిస్తామని తెలిపారు.

# సినిమా



## ఐశ్వర్య రాయ్ ఆస్తులు ఎంతో తెలుసా.. ?

ఒకప్పుడు భారతీయ సినిమా ప్రపంచంలో అత్యంత డిమాండ్ ఉన్న హీరోయిన్లలో ఐశ్వర్య రాయ్ ఒకరు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇప్పటివరకు తన కెరీర్‌లో అనేక బ్లాక్‌బస్టర్ చిత్రాలను అందించారు. కోట్లాది అభిమానుల గుండెల్లో చెరగని స్థానం సంపాదించుకుంది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ ఐశ్వర్య పేరు వార్తలలో నిలుస్తుంటుంది. ముఖ్యంగా ఆమె వైవాహిక జీవితం గురించి ఏదోక న్యూస్ వినిపిస్తూనే ఉంటుంది. అమితాబ్ బచ్చన్ ఇంటికి కోడలు.. అభిషేక్ బచ్చన్ భార్యగా జీవితాన్ని గడుపుతుంది. ఒకప్పుడు సినిమాల్లో చక్రం తిప్పిన ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఎంత ధనవంతురాలు.. ఆమె మొత్తం సంపద ఎంత అని తెలుసుకుందాం?1973 నవంబర్ 1న జన్మించింది ఐశ్వర్య రాయ్. మోడలింగ్ రంగంలో అడుగుపెట్టిన ఆమె.. మిస్ వరల్డ్ టైటిల్ గెలుచుకుంది. ఆ తర్వాత సినిమాల్లోకి అడుగుపెట్టింది. భారతీయ సినిమాల్లో తనదైన ముద్ర వేసింది. అందమైన రూపం, నీలికళ్లతో సినీప్రియుల హృదయాలను కొల్లగొట్టింది. నివేదికల ప్రకారం ఐశ్వర్య రాయ్ బచ్చన్ భారతదేశంలోనే రెండవ ధనిక నటి. అలాగే ఐశ్వర్య తన ప్రతి సినిమాకు రూ. 10 కోట్లు పారితోషికం తీసుకుంటుంది. ఐశ్వర్య రాయ్ నటనతో పాటు, హై-ఎండ్ ఇండియన్, అంతర్జాతీయ బ్రాండ్‌లను ఎండార్స్ చేయడం ద్వారా కూడా 6-7 కోట్లు సంపాదిస్తుంది. నటన, బ్రాండ్ ఎండార్స్‌మెంట్‌లతో పాటు, ఐశ్వర్య రాయ్ బచ్చన్ వ్యాపార ప్రపంచంలోకి కూడా అడుగుపెట్టింది.వ్యాపారాల్లో పెట్టుబడులతోపాటు.. బాలీవుడ్ ఇండస్ట్రీలో అత్యంత విజయవంతమైన వ్యాపార మహిళలలో ఒకరిగా నిలిచింది. ఐశ్వర్య రాయ్ కి చాలా ఆస్తులు ఉన్నాయి. ప్రస్తుతం ముంబైలోని బాంద్రాలో 50 కోట్ల రూపాయలకు పైగా విలువైన విలాసవంతమైన బంగ్లాలో నివసిస్తోంది. ఆమెకు దుబాయ్‌లోని సాన్క్చురి ఫాల్స్‌లోని జుమేరా గోల్ఫ్ ఎస్టేట్స్‌లో ఒక విలాసవంతమైన విల్లా కూడా ఉంది. ఐశ్వర్య మొత్తం సంపద రూ. 900 కోట్లు అని సమాచారం.





## లాభాలు తెలిస్తే అవాక్కే..

ఈ గులాబీలు బరువు తగ్గడంలో సహాయపడతాయి. రోజు కొన్ని తాజా గులాబీ రేకులను తినడం వల్ల ఇంద్రియాలను సంతృప్తిపరుస్తాయి. ఫలితంగా సహజమైన మార్గంలో బరువు తగ్గడానికి సహాయపడుతుంది. గులాబీ పూలు కేవలం అందానికి, అలంకరణకు మాత్రమే కాదు.. పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాల నిధి. గులాబీ పూ రేకులలో ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలు ఉంటాయి. గులాబీ రేకుల సువాసన ఒత్తిడిని తగ్గిస్తుంది. గులాబీ రేకులతో తయారు చేసిన డ్రింక్‌ను తీసుకోవడం వల్ల తలనొప్పి, ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలు దూరం అవుతాయి. గులాబీ రేకుల్లో విటమిన్ ఎ, సి, ఇ, ఐరన్, కాల్షియం విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. గులాబీ రేకులలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు జీర్ణక్రియ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. గులాబీ రేకులను రోజు వారిగా నిర్ణీత మోతాదులో తీసుకుంటే ఆకలి తగ్గుతుంది. దీంతో అతిగా తినకుండా ఉంటారు. ఫలితంగా బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. గులాబీ రేకుల్లోని గుణాలు శరీరంలోని వ్యర్థాలను తొలగిస్తుంది. ఫైబర్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల త్వరగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పైల్స్ సమస్యతో బాధపడుతున్న వారు గులాబీ రేకులను తీసుకోవటం వల్ల సమస్య నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఇందులో ఉండే పీచు పదార్థం జీర్ణశక్తిని పెంచేందుకు తోడ్పడుతుంది. గులాబీ రేకులు, బాదంపప్పు కలిపి రోజూ ఉదయాన్నే తీసుకుంటే రక్తపోటు తగ్గిపోతుంది. గులాబీ రేకులతో తయారు చేసిన కషాయం తీసుకోవటం వల్ల శరీరంలో చెడు కొలస్ట్రాల్ పోతుంది. ఇది గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. గులాబీ పువ్వులలో ఉండే యాంటీ-ఆక్సిడెంట్ ఎలిమెంట్ చర్మంలోని దెబ్బతిన్న కణాలను రిపేర్ చేయడంతో పాటు స్కిన్ ఇన్ఫెక్షన్లు దరిచేరకుండా కాపాడుతుంది.కొబ్బరి నూనెలో గులాబీ రేకులను కలిపి వేడి చేసి, చల్లరిన తరువాత తలకు రాసుకోవటం వల్ల మెదడు చల్లబడి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఒత్తిడిని దూరం చేస్తుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. చీముపట్టి బాధపెట్టే పుళ్ళ మీద గులాబీ పొడి చల్లితే యాంటీబయాటిక్ లా పనిచేస్తుంది. శరీరంలోని సెల్యులార్ ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి.



## రోజుకో చెంచా తాగితే చాలు..

ప్రతిరోజు ఉదయం ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ ఒక చెంచా తీసుకోవడం వల్ల గణనీయమైన జీర్ణ ప్రయోజనాలు దక్కుతాయి. ఇది జీర్ణవ్యవస్థకు మెడిటరేనియన్ స్పర్శ ఇవ్వడమే కాదు, అంతర్గత ఆరోగ్యానికి అండగా నిలుస్తుంది. దీని వెనుక శాస్త్రీయ ఆధారం కూడా ఉంది. పోలిఫెనాల్స్, ఒలీక్ యాసిడ్ వంటి జీవ చురుకైన సమ్మేళనాలు ఆలివ్ ఆయిల్ పుష్కలంగా కలిగి ఉంటుంది. ఇవి ఆరోగ్యకరమైన బైల్ (పైత్యరసం) ప్రవాహానికి మద్దతు ఇస్తాయి, పేగుల్లో వాపును తగ్గిస్తాయి, పేగులోని మైక్రోబయోటా సమతుల్యతను మెరుగుపరుస్తాయి.

జీర్ణక్రియకు ఎలా సహాయం?

పైత్యరసం ఉత్పత్తి: ఆలివ్ ఆయిల్ ఒక సహజ జీర్ణ సహాయకారిగా పనిచేస్తుంది. ఇది పైత్యరసం ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఆ పైత్యరసం కొవ్వులను మరింత సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది.

కడుపుకు రక్షణ: ఆలివ్ ఆయిల్ నిండుగా ఉండే ఆరోగ్యకరమైన మోనోఅన్‌శాచురేటెడ్ కొవ్వులు కడుపు లోపలి పొరను కప్పుతాయి. ఇది ఆమ్ల ఆహారాల వల్ల కలిగే చికాకును తగ్గిస్తుంది. ఈ రక్షణ ప్రభావం ముఖ్యంగా తేలికపాటి గ్యాస్ట్రిటిస్ లేదా యాసిడ్ రిఫ్లక్స్ ఉన్నవారికి జీర్ణక్రియను సులభతరం చేస్తుంది.

పేగుల కదలిక: సాంప్రదాయ మెడిటరేనియన్ ఆహారాలలో, ఆలివ్ ఆయిల్‌ను పచ్చిగా సలాడ్‌లపై చల్లి లేదా భోజనానికి ముందు చిన్న మొత్తంలో తీసుకుంటారు. ఇది పేగుల కదలికను ప్రోత్సహిస్తుంది. క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల విరేచనకారుల కఠిన ప్రభావాలు లేకుండా మలబద్ధకం తగ్గుతుంది.

గట్ మైక్రోబయోటా సమతుల్యత

పేగులో ట్రిలియన్ల కొద్దీ బ్యాక్టీరియా ఉంటుంది. అది జీర్ణక్రియ, రోగనిరోధక శక్తి, మానసిక స్థితిపై ప్రభావం చూపుతుంది. ఆలివ్ ఆయిల్‌లోని పోలిఫెనాల్స్ ప్రీబయోటిక్స్ మాదిరి పనిచేస్తాయి. ఇవి మంచి బ్యాక్టీరియాకు ఆహారం అందించి, హానికరమైన బ్యాక్టీరియాను అడ్డుకుంటాయి. కాలక్రమేణా, ఇది సమతుల్య మైక్రోబయోమ్‌ను సృష్టిస్తుంది. ఇది పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది, పొట్ట ఉబ్బరం, అక్రమ ప్రేగు కదలికలను తగ్గిస్తుంది.

ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల లాభాలు

అల్పాహారం ముందు ఒక టీస్పూన్ లేదా టేబుల్‌స్పూన్ ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ తీసుకోవడానికి చాలా మంది మొగ్గు చూపుతారు. దీని వల్ల ఇతర ఆహారాల జోక్యం లేకుండా పోషకాలు శరీరం బాగా గ్రహిస్తుంది. ఇది:

పేగులను సున్నితంగా కప్పి, సాఫీగా ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది.

కాలేయం నుంచి బైల్ ప్రవాహాన్ని ప్రేరేపించి, విషాన్ని బయటకు పంపడానికి సహాయపడుతుంది.కడుపును ఆహారం కోసం సిద్ధం చేస్తుంది. రోజు మొత్తంలో ఎంజైమ్ కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది.

సరైన ఆలివ్ ఆయిల్ ఎంపిక జీర్ణ ప్రయోజనాల కోసం, ఎల్లప్పుడూ ఎక్స్‌ట్రా వర్జిన్ ఆలివ్ ఆయిల్ ఎంచుకోవాలి.

## ఉమెన్స్ వరల్డ్ కప్ ఫైనల్‌కు వర్షం ముప్పు.

మహిళల వన్డే ప్రపంచ కప్ 2025 ఫైనల్‌కు రంగం సిద్ధమైంది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో భారత మహిళల జట్టు, సౌతాఫ్రికా మహిళల జట్టు మధ్య ఈ టైటిల్ పోరు జరగనుంది. అయితే, ఈ చారిత్రక మ్యాచ్‌పై ఇప్పుడు వర్షం ముప్పు పొంచి ఉంది. మహారాష్ట్రకు ఎల్లో అలర్ట్ జారీ అయినందువల్ల ఫైనల్ రోజు (ఆదివారం), రిజర్వ్ డే (సోమవారం) నాడు కూడా భారీ వర్షాలు పడే అవకాశం ఉంది. ఒకవేళ రిజర్వ్ డే రోజు కూడా మ్యాచ్ జరగకపోతే ట్రోఫీని ఏ జట్టుకు ఇస్తారు? ఐసీసీ నిబంధనలు ఏమి చెబుతున్నాయో వివరంగా తెలుసుకుందాం.

మహిళల వన్డే ప్రపంచ కప్ చరిత్రలోనే ఈసారి ఫైనల్ ప్రత్యేకంగా నిలవనుంది. ఎందుకంటే ఈసారి ప్రపంచ కప్ ఫైనల్‌లో సంప్రదాయ అగ్రశ్రేణి జట్లు ఆస్ట్రేలియా లేదా ఇంగ్లాండ్ లేవు. ఈసారి ఫైనల్‌కు చేరిన భారత జట్టు, సౌతాఫ్రికా జట్టు రెండూ ఇప్పటివరకు వన్డే ప్రపంచ కప్‌ను గెలవలేదు. భారత్ మూడోసారి ఫైనల్‌కు చేరుకోగా, దక్షిణాఫ్రికా తొలిసారి ఫైనల్ ఆడబోతోంది. కాబట్టి, విజేత ఎవరైనా కొత్త ప్రపంచ ఛాంపియన్ ఖాయం.

డీవై పాటిల్ స్టేడియంలోనే జరిగిన సెమీఫైనల్‌లో జెమీమా రోడ్రిగ్స్ (127 నాటౌట్) చారిత్రక ఇన్నింగ్స్‌తో భారత్, 7 సార్లు ఛాంపియన్ అయిన ఆస్ట్రేలియాను ఓడించింది. మరో సెమీఫైనల్‌లో సౌతాఫ్రికా, ఇంగ్లాండ్‌ను ఓడించి ఫైనల్‌కు వచ్చింది. నవీ ముంబై, డీవై పాటిల్ స్టేడియంలో ఆదివారం (నవంబర్ 2) మధ్యాహ్నం 3 గంటలకు ఫైనల్ మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే, వాతావరణ అంచనాలు ఆందోళన



కలిగిస్తున్నాయి.

మహారాష్ట్రలోని ముంబై, పరిసర ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు. దీని కారణంగా వర్షాలు పడే అవకాశం ఉంది. వాతావరణ సంస్థల అంచనాల ప్రకారం.. ఆదివారం మ్యాచ్ రోజున 63 శాతం వర్షం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా సాయంత్రం 4 నుంచి 7 గంటల మధ్య 50 శాతం వర్ష సూచన ఉంది. గతంలో ఇదే స్టేడియంలో భారత్-బంగ్లాదేశ్ మధ్య జరిగిన లీగ్ మ్యాచ్ కూడా వర్షం కారణంగా రద్దయింది.

ఫైనల్ మ్యాచ్ కోసం ఐసీసీ రిజర్వ్ డేను కేటాయించింది. ఆదివారం మ్యాచ్ జరగకపోతే, సోమవారం (నవంబర్ 3) రోజున మిగిలిన ఆట కొనసాగుతుంది. ఆదివారం రోజున మ్యాచ్ మధ్యలో ఎక్కడైతే ఆగిపోతుందో, రిజర్వ్ డే రోజున అక్కడి నుంచే ఆట కొనసాగుతుంది. ప్రధాన ఉద్దేశం, 50 ఓవర్ల మ్యాచ్‌ను పూర్తి చేయడమే. ఒకవేళ ఆదివారం, సోమవారం రిజర్వ్ డే రోజున కూడా వర్షం కారణంగా మ్యాచ్ పూర్తి చేయలేని పరిస్థితి ఏర్పడితే (కనీసం ఓవర్ల కోతతో కూడా సాధ్యం కాకపోతే), ఐసీసీ నిబంధనల ప్రకారం భారత మహిళా జట్టు, సౌతాఫ్రికా మహిళా జట్టులను ఉమ్మడి విజేతలుగా ప్రకటిస్తారు.

## స్పాన్సర్‌షిప్ లేకున్నా నాకు అదే కావాలి..

మహిళల వన్డే ప్రపంచ కప్ రెండో సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అద్భుతమైన విజయాన్ని అందించిన భారత జట్టు బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ ఆడిన చారిత్రక ఇన్నింగ్స్ గురించి ఇప్పుడు అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ మ్యాచ్‌లో జెమీమా 134 బంతుల్లో అజేయంగా 127 పరుగులు చేసి, టీమిండియాను 8 ఏళ్ల తర్వాత ఫైనల్‌కు చేర్చింది. అయితే, ఆమె బ్యాటింగ్ మాత్రమే కాదు, ఆస్ట్రేలియా బౌలర్లను చితకబాదడానికి ఆమె ఉపయోగించిన బ్యాట్ కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. జెమీమా కోసం ప్రత్యేకంగా తయారుచేసిన ఆ బ్యాట్ ప్రత్యేకత ఏమిటి? అది ఆమెకు ఎలా అందింది? అనే వివరాలను చూద్దాం.

నవీ ముంబైలో జరిగిన మహిళల వన్డే ప్రపంచ కప్ రెండో సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా, భారత జట్టుకు 339 పరుగుల కష్టతరమైన లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించడంలో జెమీమా రోడ్రిగ్స్ కీలకపాత్ర పోషించింది. ఆమె 134 బంతుల్లో 14 ఫోర్ల సహాయంతో అజేయంగా 127 పరుగుల చారిత్రక ఇన్నింగ్స్ ఆడింది. ఆమె పోరాటం కారణంగానే భారత జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించి, 8 ఏళ్ల తర్వాత ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది.

జెమీమా రోడ్రిగ్స్ ఆడిన అద్భుతమైన ఇన్నింగ్స్ వెనుక ఆమె ఉపయోగించిన ఎస్‌జీ కంపెనీకి చెందిన బ్యాట్ కూడా ఒక కారణంగా నిలిచింది. ఈ బ్యాట్‌కు ఒక ప్రత్యేక కథ ఉంది. ఎస్‌జీ కంపెనీ సీఈఓ పారస్ ఆనంద్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. జెమీమాకు తమతో అప్పుడు స్పాన్సర్‌షిప్ కాంట్రాక్ట్ లేదని తెలిపారు. కానీ భారత జట్టులోని ఇతర ఆటగాళ్లు ఉపయోగిస్తున్న తమ ఎస్‌జీ బ్యాట్‌లను చూసిన జెమీమా ఆ ఆకారం, బ్యాలెన్స్ తన ఆటతీరుకు సరిపోతాయని భావించింది.

దాదాపు మూడేళ్ల క్రితం, జెమీమా ఏజెన్సీ తమను సంప్రదించి ఆమె కోసం తమ బ్యాట్‌లను కొనుగోలు చేసేదని ఆయన చెప్పారు. క్రికెట్‌లో స్పాన్సర్‌షిప్‌లు చాలా కీలకం. కానీ జెమీమా, తనకు కాంట్రాక్ట్ లేకపోయినా తాను ఇష్టపడిన ఎస్‌జీ బ్యాట్‌కే కట్టుబడి ఉండాలని నిర్ణయించుకుంది. జెమీమాకు ఇతర సంస్థల నుంచి స్పాన్సర్‌షిప్ ఆఫర్‌లు వచ్చినప్పుడు, ఆమె వాటిని అంగీకరించింది. కానీ బ్యాట్ స్పాన్సర్‌షిప్ మాత్రం ఎస్‌జీతోనే చేసుకోవాలని కోరుకుంది.

జెమీమా కోసం ఎస్‌జీ ప్రత్యేకంగా డక్‌విల్ షేప్?లో బ్యాట్‌ను తయారుచేసింది. ఇది ఇతర బ్యాట్‌ల కంటే తేలికగా ఉంటుంది. ఈ తేలికపాటి బ్యాట్‌తోనే జెమీమా సులభంగా భారీ షాట్లు ఆడగలిగింది. ఈ ప్రత్యేక డిజైన్ సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియా బౌలర్లను ఎదుర్కోవడానికి ఆమెకు ఎంతో సహాయపడింది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..